## జనవరి 26 గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఉండాలి



యాడికి, జనవరి 24 (అనంత ప్రభ)

జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటం లేకుండా కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని ఎంఆర్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని, అలాంటి రాజ్యాంగ నిర్మాత చిత్రపటం లేకుండా వేడుకలు నిర్వహించడం తగదన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటం ఏర్పాటు చేసి గణతంత్ర వేడుకలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ఆదేశాలు పాటించని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు, రాజు, శివ, శ్రీకాంత్, రాముడు, మస్తాన్, పుల్లయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మండల కన్వీనర్ సంజీవ రాయుడు



యాడికి, జనవరి 24 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఉమ్మడి రామాంజులరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇటీవల ఆయన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ యాడికి మండల కన్వీనర్ ఎం. సంజీవరాయుడు, నాయకులు రామేశుడు, రంగనాయకులు, ఆదినారాయణలు రామాంజులరెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



యాడికి, జనవరి 24 (అనంత ప్రభ)

సాక్షి పత్రిక ఎస్ఆర్ వీర నారప్ప గౌడ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం, ఫిజికల్ సైన్స్ స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిలు కాశప్ప, సీతారామాంజనేయులు మాట్లాడుతూ అనంతపురం సాక్షి యాజమాన్యం అందించిన స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే గణితం మరియు ఫిజికల్ సైన్స్లో పట్టు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల సాక్షి పత్రిక విలేఖరి శ్రీనివాసులు గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు



యాడికి, జనవరి 24 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో మోటుపల్లి నాగ రంగయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు వారి కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారని ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి కుటుంబ సభ్యులు రంగనాయకులు, రాజా పాల్గొన్నారు

## బొంబాయి రమేష్ నాయుడును పరామర్శించిన వైసీపీ రాష్ట్ర నాయకులు



యాడికి, జనవరి 24 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఇటీవల స్వగ్రామానికి చేరుకున్న విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనదుల రమేష్ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న నాయకులు, త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. పార్టీకి, ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. బొంబాయి రమేష్ నాయుడు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు

## 11వ వార్డు పురపాలక ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం





తాడిపత్రి, జనవరి 24 (అనంత ప్రభ)

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా తాడిపత్రి 11వ వార్డు పురపాలక ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం గారి అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్. సాజిదా బేగం గారు విద్యార్థులకు బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ఆత్మరక్షణ, రక్తహీనత, పరిశుభ్రత, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, వృత్తి విద్య, జీవనోపాధి వంటి అనేక అంశాల గురించి అవగాహన కల్పించడమైనది. బాలికలకు హక్కుల గురించి తెలియజేస్తూ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా 18 సంవత్సరాల లోపు బాలికలు ఎవరూ కూడా బాల్య వివాహాలు చేసుకోకుండా కేవలం చదువు మీద శ్రద్ధ చూపి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతూ ఉంటే 1098 కు సమాచారం అందించాలని తెలపడం అయినది. అదేవిధంగా బేటీ బచావో బేటి పడావో అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని, దీని ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అని తెలిపారు. ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమాదేవి, రామలక్ష్మి, పాఠశాల హెచ్ ఎం రఘు రామిరెడ్డి, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొనడమైనది

## ఘనంగా పరిటాల రవీంద్ర 21 వ వర్ధంతి





- నిరుపేద ప్రజల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర
- పరిటాల రవీంద్ర ఘాటుకు ఘన నివాళులర్పించిన

--ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ , ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

రామగిరి, జనవరి 24 (అనంత ప్రభ)

రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో శనివారం రోజున పరిటాల రవీంద్ర వారి కుటుంబ సభ్యులతో కలిసి పరిటాల రవీంద్ర 21 వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి పురస్కరించుకుని ముందుగా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సునీతమ్మ, శ్రీరామ్, పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున వెంకటాపురం చేరుకొని పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి.. పెత్తందారులు, భూసా-మ్యములకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించి... రాజకీయాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని పరిటాల రవీంద్ర అని వారన్నారు. పరిటాల రవీంద్ర మన మధ్య లేక దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా.. అభిమానుల గుండెల్లో నేటికీ ఆయన చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన అభిమానులు ఎక్కడ ఉన్నా ఈరోజు నివాళు లర్పించడం చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. నాడు పేద ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాల గురించి మాకు తెలియని ఎన్నో విషయాలు ఆయన సహచరులు, ఆరోజు ప్రత్యక్షంగా చూసినవారు నేటికీ చెబుతుంటారన్నారు. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చి... ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలన్నది ఆయన చిరకాల స్వప్నమని.. అయితే ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో వీలు కాలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిటాల రవీంద్ర కాలువ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించినా ఆ తర్వాత గత ప్రభుత్వం దీనిని పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు మరోసారి నిధులు కేటాయించారని. పరిటాల కుటుంబం ఎప్పటికీ పేద ప్రజల సంక్షేమానికే కట్టుబడి ఉందని వారు తెలియజేశారు

## యాడికిలో హైస్కూల్, ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి





యాడికి, జనవరి 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే తరగతి గదులు, మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసిన ఆయన, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసి ప్రోత్సాహం అందించారు. తదనంతరం యాడికి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే అక్కడ అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు వంటి అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



కూడేరు, జనవరి 24 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శనివారం రోజున ఎంపీడీవో కార్యాలయం నందు మండల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ బాల్య వివాహల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూడేరు మండల వ్యాప్తంగా బాల్య వివాహాలకు అటుకట్టు వేయడానికి సమాజంలో మనమందరం సమిష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు మనందరి పైన ఉందని బాల్య వివాహల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ దిశ నిర్దేశాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల కు అడ్డుకట్టు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉ ంటుందని చదువుకోవాల్సిన చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేమని కెరియర్ పాడవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు చదువుకునే వయసులో చదువుపై దృష్టి సాధించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అప్పుడే ప్రశాంతంగా జీవితం ఆనందంగా కొనసాగుతుందని చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల టీనేజ్ లోని ప్రెగ్నెన్సీ వయసు మీద పడడం లాంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయని చిన్న వయసులోనే గర్భాన్ని దాల్చడం వంటి పరిస్థితులు ఎదురై తల్లి ప్రాణాలకే ప్రమాద కారణంగా మారుతుందని ద్వారా ఆర్థిక అసమానతలు ఎదురవుతాయని జీవితం అంధకారం అవుతుందని వారు అన్నారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాల పై ఉండాలని అదే మగ పిల్లలకైతే 22 సంవత్సరాల ఉండేలా చూసుకోవాలని ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడిన, చిన్న వయసులోనే పెళ్లిళ్లకు తల్లిదండ్రులు ప్రేరేపించిన చర్యలు తప్పవని ప్రభుత్వం దిశా నిర్దేశాన్ని పాటిస్తూ బాల్య వివాహాలను ఎప్పటికప్పుడు నియంత్రించడానికి మనమందరం కృషి చేసినప్పుడే ఆరోగ్యంగా జీవించగలమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయ అధికారులు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ నాయకుడికి నివాళి అర్పించిన ధర్మతేజ



అనంతపురం, జనవరి 24 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం ముప్పలకుంట గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్, టీడీపీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి హనుమంతరాయుడు అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనలతో ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు, టీడీపీ నాయకులు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉ ంటామని మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు.

## నవోదయ కాలనీ యందు స్వచ్ఛ భరత్ కార్యక్రమం లో పాల్గొన్న కూటమి యం. యల్. ఏ. దగ్గుపాటి.



అనంతపురం, జనవరి 24 (అనంత ప్రభ)

.అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్ తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు, ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారు తదితరులుఈ కార్యక్రమం లో పాలుగోన్నారు.

## అనంతపురం పట్టణ నందు రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ కిరణ్



అనంతపురం, జనవరి 24 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణము నందు శ్రీనివాస నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో పురపాలక ఉన్నత పాఠశాల మరియు ఎర్నాల కొట్టాల అంగన్వాడి కేంద్రాన్ని ఐ .ఐ .పి . హెచ్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ కిరణ్ సందర్శించి పాఠశాల మరియు అంగనవాడి కేంద్రాలలో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం యొక్క స్క్రీనింగ్ స్టేటస్ ను పరిశీలించారు. ఈ సందర్శనలో డాక్టర్ కిరణ్ పిల్లలు బరువు , ఎత్తు మరియు ఫోర్ డి కి సంబంధించిన ఇతర పారామీటర్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ డిస్ట్రిక్ట్ ఇమ్మైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ్ కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి ఆర్ బి ఎస్ కే ప్రోగ్రామ్ ఆఫీసర్, డి రజిత ఆర్. బి ,ఎస్ కే మేనేజర్, డాక్టర్ నరేంద్ర యూ పి హెచ్ సి వినాయక నగర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం




ఆత్మకూరు, జనవరి 24 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం కేంద్రానికి సమీపాన ఉన్నటువంటి పంప్ హౌస్ పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం 25-1-2026 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పునః ప్రారంభోత్సవం చేయనన్న సందర్భంగా మీడియా మిత్రులు అంతా విచ్చేసి కార్యక్రమాన్ని కవరేజ్ చేయాలిసింది గా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు తెలియజేశారు.

## పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి కి ఘన నివాళులర్పించిన తెదేపా నాయకులు



ఆత్మకూరు, జనవరి 24 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని పరిటాల రవీంద్ర 21 వర్ధంతిని పురస్కరించుకుని శనివారం రోజున ఆత్మకూరు తెదేపా మండల కన్వీనరు బోయ గంతి శ్రీనివాసులు, పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబు అధ్యక్షతన మండల కేంద్రంలోని తెదేపా నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తెదేపా అభిమానులు, ఘన నివాళులు అర్పించారు.

